MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com

SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments

వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.

GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions

H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

క్రైమ్ THE మిర్రర్ ®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
మంగళవారం 22 -7-2025 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్





# దంచికొట్టిన వాన

గండిపేట్(క్రైం మిర్రర్): రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో సోమవారం మధ్యాహ్నం భారీ వర్షం కురిసింది. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ఎండవెడిమితో ఇబ్బందులు పడిన ప్రజలకు ఒక్కసారిగా వాతావరణం చల్లబడి ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసింది. శివరాంపల్లి, ఆరాంఘర్, కాటేదాన్ తదితర ప్రాంతాల్లో కురిసిన వర్షానికి రోడ్లు పూర్తిగా జలమయమైయ్యాయి. రోడ్లపై వర్షం నీరు నిలిచిపోవడంతో ట్రాఫిక్ పూర్తిగా స్తంభించింది. వాహనాలు ముందకు కదలకపోవడంతో వాహనాదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.



# స్థానిక ఎన్నికలపై బీసీల గురి..!



- జనాభా దామాషా ప్రకారం పెరగనున్న కోటా
- గతంలో 22 శాతం రిజర్వేషన్..
- ఈసారి 42 శాతం పెంపునకు ప్రభుత్వం ఆర్డినెన్స్
- గత ఎన్నికల్లో జనరల్ స్థానాల్లో బీసీల పాగా
- పంచాయతీ, పరిషత్ ఎన్నికల్లో వారిదే పై చేయి

**మంచిర్యాల,(క్రైమ్ మిర్రర్):** రాష్ట్రంలో కాం గ్రెస్ ప్రభుత్వం కుల గణన చేపట్టడంతో వెనుకబడ్డ కులస్థుల (బీసీ) జనాభాపై క్లారిటీ వచ్చింది. మొత్తం రాష్ట్ర జనాభాలో 56 శాతం బీసీ జనాభా ఉన్నట్లు తాజా గణాంకాలు చెబుతున్నాయి. దీంతో స్థానిక ఎన్నికలపై ఆ కులాలకు చెందిన ఆశావహులు గురిపెడుతు న్నారు. ఈ క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం సైతం బీసీలకు సముచి త స్థానాన్ని కల్పించేందుకు సన్నాహాలు చేస్తోంది. అ సెంబ్లీ ఎన్నికల సమయంలో కామారెడ్డి వేదికగా బీసీ లకు ఇచ్చిన హామీ మేరకు

# పాతకక్షలతో యువకుడి దారుణ హత్య.. ఆసిఫ్‌నగర్‌లో కలకలం..!



మెహదీపట్నం, జులై 21 : ఆసిఫ్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆదివారం అర్ధరాత్రి దారుణ ఘటన చోటు చేసుకున్నది. పాతకక్షల నేపథ్యంలో ఓ యువకుడు హత్యకు గురయ్యాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కిషన్‌నగర్‌లోని మొహమ్మద్ ఖబులా అలియాస్ అడ్డుఖాన్ (27) అనే యువకుడు సోఫాలు తయారు చేస్తుంటాడు. అతనికి గత కొద్దిరోజులుగా సమీర్, వసీం అనే వ్యక్తులతో గొడవలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో గత రాత్రి కిషన్‌రావు నగర్‌లోని రాహత్ హోటల్‌కు సమీపంలోని అడ్డుఖాన్ తన స్నేహితుడితో కలిసి మద్యం తాగుతున్నాడు. అదే సమయంలో సమీర్, వసీం మరికొందరు యువకులతో వచ్చి అతనిపై దాడి చేశారు. పెద్ద బండరాయితో తలపై కొట్టి చంపి అక్కడి నుంచి పరారయ్యారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని పోస్టుమార్టం కోసం ఉస్మానియా మార్చురీకి తరలించారు. పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం బంధువులకు మృతదేహాన్ని అప్పగించారు. కేసు నమోదు చేసి అన్నికోణాల్లో విచారిస్తున్నట్లు ఆసిఫ్‌నగర్ ఏసీపీ కిషన్ కుమార్ తెలిపారు. హత్యకు గల కారణాలపై ఆరా తీస్తున్నట్లు వివరించారు.

# అట్టహాసంగా ఘటాల ఊరేగింపు



చాంద్రాయణగుట్ట పాతనగరంలో ఆషాడమాసం బోనాల జాతర సందర్భంగా సోమవారం నిర్వహించే శ్రీ మహంకాళి అమ్మవార్ల ఘటాల ఊరేగింపు భక్తజనం ఉత్సాహం మధ్య కనుల పండువగా జరిగింది. పాతనగరంలోని ప్రధాన ఆలయాల నుంచి అమ్మవార్ల ఘటాలు చార్మినార్ కేంద్రంగా నయాపూల్ ఢిల్లీ దర్వాజ వరకు ఊరేగింపుగా కొనసాగాయి. లాల్దర్వాజ అమ్మవారి ఆలయ అధికారిక పోతురాజు అశ్విన్ ఊరేగింపు వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.

**అంబారీపై అమ్మవారి ఊరేగింపు..**

అంబారీపై శ్రీ అక్కన్నమాదన్న అమ్మవారి ఘటం ఊరేగింపులో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కర్ణాటక నుంచి ప్రత్యేకంగా తీసుకోచ్చిన 35 ఏళ్ల ఏనుగు(లక్ష్మీ)అంబారీపై అమ్మవారి ఘటం ఏర్పాటు చేశారు. నగర పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్, మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ ప్రత్యేక పూజలు చేశారు. మాతంగి అనురాధ లాల్‌దర్వాజ ఆలయం వద్ద భవిష్యవాణి (రంగం) వినిపించారు. వేడుకలకు పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

# స్థానిక ఎన్నికలపై బీసీల గురి..!



స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ల అమలుకు కసరత్తు చేస్తోంది. అదే సమయంలో తమకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలం టూ బీసీ సంఘాలు కూడా ప్రభుత్వాన్ని డిమాండ్ చే స్తున్నాయి. ఈ నేపథ్యంలో గత స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా బీసీలు సత్తా చాటిన విషయమై ప్రస్తుతం విస్తృత చర్చ జరుగుతోంది. గత ఎన్నికల్లో బీసీలకు 22 శాతమే రిజర్వేషన్ కల్పించగా అప్పటి ఎన్నికల్లో బీసీ కులస్తులు తమ ప్రభావాన్ని చాటారు. ఈ సారి ఎన్ని కల్లో 42 శాతం రిజర్వేషన్‌లను ఆర్డినెన్స్ మా ర్గంలో అమలు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించడంతో బీసీల ప్రాతినిథ్యం మరింతగా పెరుగుతుందన్న అభి ప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

**గత ఎన్నికల్లో పెరిగిన బీసీల ప్రాతిని?థ్యం...**

2019 పంచాయతీ ఎన్నికల్లో బీసీలు తమ ప్రాతిని ?థ్యాన్ని పెంచుకున్నారు. అప్పుడు జరిగిన స్థానిక సంస్థ ల ఎన్నికల్లో ప్రభుత్వం కేవలం 22 శాతమే రిజర్వేష్లు క ల్పించినప్పటికీ జనరల్ స్థానాల్లోనూ పోటీ చేసి బీసీలు సత్తాచారు. 2019లో జిల్లాలో 311 గ్రామ పంచాయ తీ లకు స్థానిక సంస్థల ఎన్నికలు జరిగాయి. వీటిలో బీసీ రిజర్వుడ్ పంచాయతీలు 49 ఉన్నాయి. అవి పోను జన రల్ స్థానాల్లోనూ బీసీలు 83 స్థానాల్లో గెలిచారు. కాగా ఆ ఎన్నికల్లో మొత్తం 132 పంచాయతీలను బీసీలు గెలి చి సత్తా చాటారు. అలాగే జిల్లాలోని 130 ఎంపీటీసీ స్థా నాలకు గాను 13 స్థానాలు బీసీలకు రిజర్వ్ అయ్యాయి. వాటికి అదనంగా జనరల్ స్థానాల్లోనూ 38 సీట్లను బీసీ లు గెలుచుకున్నారు. మొత్తంగా ఎంపీ టీసీ స్థానాల్లో 51 సీట్లు గెలిచిన బీసీలు తమ ఆధిపత్యం కొనసాగించా రు. అలాగే జిల్లాలో 16 జడ్పీటీసీ స్థానాలకు గాను బీసీ రిజర్వేషన్ స్థానాలు రెండు ఉన్నాయి. ఇవి పోను జనరల్ స్థానాల్లో నాలుగింటిని బీసీలు గెలచుకోగా మొత్తంగా ఆరుగురు బీసీలు జడ్పీటీసీలుగా ఎంపిక య్యారు. కేవలం 22 శాతం రిజర్వేషన్‌తోనే గత ఎన్నిక ల్లో సత్తాచాటిన బీసీలు, ఈసారి దాదాపు రెట్టింపు స్థా నాలు రిజర్వ్ అయ్యే అవకాశం ఉండటంతో... చట్ట సభ ల్లో తమ ప్రాతినిథ్యం మరింతగా పెంచుకోవాలనే కు తూహలంతో ఉన్నారు. జిల్లా వ్యాప్తంగా బీసీలు తమ కోటాను మించి గత ఎన్నికల్లో విజయం సాధించగా, రాబోయే ఎన్నికల్లో కూ డా అదే ఒరవడి కొనసాగించేదుకు సన్నాహాల్లో ఉన్నా రు. జిల్లా వ్యాప్తంగా ఈ సారి 306 గ్రామ పంచాయ తీలు (మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్‌లో 5 పంచా యతీలు విలీనం అయ్యాయి) ఉండగా జనరల్ కోటాలో నూ తమ పట్టు బిగించేందుకు బీసీలు ఇప్పటి నుంచే సాధ్యా సాధ్యాలపై కసరత్తు ప్రారంభించారు. జిల్లాలోని జనాభాలో 56 శాతానికిపైగా బీసీలు ఉండడంతో అత్య ధిక స్థానాలను కైవసం చేసుకునే దిశగా ప్రయత్నాలు జరుగుతున్నాయి. బీసీల డిమాండ్ మేరకు రాష్ట్ర ప్రభు త్వం 42 శాతం రిజర్వేషన్లను అమలు చేసేందుకు గట్టి ప్రయత్నమే చేస్తున్నట్లు ప్రస్తుత పరిస్థితులను బట్టి తెలుస్తోంది. ఆర్డినెన్స్ మార్గంలో రాబోయే స్థానిక సంస్థ ల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ అమలు చేసేందుకు మంత్రి వర్గం ఇప్పటికే నిర్ణయం తీసుకుంది. మండలం, జిల్లా, రాష్ట్ర యూనిట్లుగా రిజర్వేషన్లు కల్పించేందుకు ప్ర భుత్వం ప్రణాళికలు రచిస్తోంది. ఈ మేరకు పంచాయ తీరాజ్ చట్టం- 2018కి సవరణలు కూడ చేపట్టబోతోంది.

**ఆగస్టులో ఎన్నికల ప్రక్రియ....**

ఆర్డినెన్స్ విడుదలకాగానే పంచాయతీరాజ్‌శాఖ రిజ ర్వేషన్లను ఖారారు చేసి రాష్ట్ర ఎన్నికల కమిషన్‌కు అప్ప గించనుంది. ఎన్నికల కమిషన్ ముందుగా ఎంపీటీసీ, జ డ్పీటీసీ, ఎంపీపీ, జిల్లా పరిషత్ ఎన్నికలకు షెడ్యూల్ ను విడుదల చేయనుంది. కాగా ఓ వైపు రిజర్వేషన్ల ఖ రారుపై పంచాయతీరాజ్‌శాఖ కసరత్తు చేస్తుండగా, మ రోవైపు ఎన్నికల నిర్వహణకూ రాష్ట్ర ఎన్నికల సంఘం ఏర్పాట్లలో నిమగ్నమైంది. పంచాయతీరాజ్‌శాఖ చట్ట స వరణఆర్డినెన్స్‌ను గవర్నర్ ఆమోదించిన వెంటనే రిజ ర్వేషన్లను ఖరారు చేసేందుకు ప్రభుత్వం సన్నద్ధం అవు తున్నట్లు తెలుస్తోంది.

# నాపై దాడికి యత్నించింది మా పార్టీ వారే..

**కంటోన్మెంట్ ఎమ్మెల్యే సంచలన వ్యాఖ్యలు**

తనపై సొంత పార్టీకి చెందిన వారే దాడికి యత్నించారని సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే సంచలన వ్యాఖ్యలు చేశారు. బోనాల పండుగలో భాగంగా ఆదివారం సాయంత్రం ఉస్మానియా యూనివర్సిటీమాణికేశ్వర్‌నగర్‌లో ఫలహారం బండి ఊరేగింపు కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ క్రమంలో ఆయన ప్రయాణిస్తున్న వాహనంపై దాదాపు 20 మంది దాడి చేసేందుకు యత్నించారు. అద్దాలు దించాలంటూ కారును వెంబడించారు. అయితే అప్రమత్తమైన ఆయన గన్‌మెన్‌లు కారును నేరుగా ఓయూ పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లారు. ఈ ఘటనపై తాజాగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తన పార్టీకి చెందిన వారే దాడికి యత్నించారని చెప్పారు. ఉద్దేశ పూర్వకంగానే చేశారని అనుమానం వ్యక్తం చేశారు. కంటోన్మెంట్ నియోజకవర్గంలో తమ పార్టీకి చెందిన ఓ నేత (గొల్లకిట్టు) నన్ను టార్గెట్ చేశారని వెల్లడించారు. ఆయన వ్యవహారశైలిపై గత శుక్రవారం డీసీపీకి ఫిర్యాదు చేశానన్నారు. ఆ వెంటనే తన సన్నిహితులను భయభ్రాంతులకు గురి చేశారని తెలిపారు. ఆదివారం తనపై దాడికి ప్రయత్నం చేసిన వారంతా బయట నియోజకవర్గానికి చెందిన వారేనని చెప్పారు. అందులో ముగ్గురిని గుర్తించామని, పోలీసులకు సమాచారం ఇచ్చామని పేర్కొన్నారు. అయితే.. ఇది పార్టీ పెద్దలకు చెప్పాల్సినంత పెద్ద విషయమేం కాదన్నారు. ఈ ఘటనపై ఓయూ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# ఎమ్మెల్యేకే రక్షణ లేదు

మారేడ్‌పల్లి, జూలై 21: నగరంలోని అధికార పార్టీకి చెందిన దళిత ఎమ్మెల్యేకు రక్షణ లేకపోతే సామాన్య ప్రజలకు ఎలా రక్షణ ఉంటుందని బీఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ మన్నె క్రిషాంక్ ప్రశ్నించారు. సోమవారం కంటోన్మెంట్ లోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఆదివారం రాత్రి కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేశ్ పై దాడి జరిగితే ఇప్పటి వరకు దాడి చేసిన వారిపై హత్యాయత్నం కేసు ఎందుకు నమోదు చేయలేదని, కనీసం ఘటనకు పాల్పడిన వారు ఎవరు అని పోలీసులు ఇప్పటి వరకు వివరాలను ఎందుకు చెప్పలేదన్నారు. ఎమ్మెల్యే శ్రీ గణేశ్ తనకు మరింత భద్రత పెంచుకోవడం కోసం ఇలాంటి డ్రామాలు ఆడారా..అనేది పోలీసులు పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి ప్రజలకు చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. ఎమ్మెల్యే శ్రీ గణేశ్ 50 మంది దుండగులు దాడి చేశారు అని ఫిర్యాదు చేస్తే పోలీసులు మాత్రం ఆరు ద్విచక్రవాహనాల పై ఐదుగురిని అరెస్టు చేశారని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. సొంత పార్టీ నాయకుడు, ఓ వ్యక్తి తో ప్రాణ భయం ఉందని నార్త్ జోన్ డీసీపీకి రెండు రోజుల ముందే ఫిర్యాదు చేసిన ఎమ్మెల్యే వారి పై ఎందుకు చర్యలు తీసుకోలేదని ఆయన ప్రశ్నించారు.

ఓ రౌడీషీటర్ కు మంత్రి అండదండలున్నాయని చెబుతున్న ఎమ్మెల్యే ఆ మంత్రి ఎవరో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి, కుటుంబ సభ్యులు చేస్తున్న అవినీతి అక్రమాలను ప్రశ్నిస్తూ.. ఏ టుజెడ్ తో బ్యానర్‌లను వేస్తే వెంటనే స్పందించిన పోలీసులు బ్యానర్‌ను తొలగించి వేసిన వారితో పాటు, బ్యానర్ ప్రింటింగ్ చేసిన వారిని కూడా అరెస్టు చేశారని, ఒక దళిత ఎమ్మెల్యే పై దాడి జరిగితే పోలీసులు ఇప్పటి వరకు కేసు నమోదు చేయకపోవడంతో పాటు, కనీసం వివరాలను ప్రజలకు వివరించడంలో రహస్యం ఏమిటో చెప్పాలన్నారు.

# ఘనంగా మల్లిఖార్జున ఖర్గే జన్మదిన వేడుకలు

- అనుక్షణం పేదల సంక్షేమం కోసం ఆరాటపడే నాయకుడు మల్లి ఖార్జున ఖర్గే
- బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నరసింహ



**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి (కడ్తాల్):** భారత దేశ బహుజన నాయకులు జాతీయ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లి ఖార్జున ఖర్గే జన్మదిన సందర్భంగా కడ్తాల్ మండల కేంద్రంలో మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బీచ్యా నాయక్ ఆధ్వర్యంలో టపాకాయలతో కేక్ కట్ చేసి పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మల్లి ఖార్జున ఖర్గే పేదల బడుగు బలహీనవర్గాల నాయకుడని కొనియాడారు. ఎన్నో ఏండ్లుగా ముఖ్యమంత్రిగా, కేంద్ర మంత్రిగా సుదీర్ఘమైన రాజకీయ అనుభవం ఉన్న నాయకుడని అన్నారు. జాతీయ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా, రాజ్యసభ ప్రతిపక్ష నేతగా ఇటు కాంగ్రెస్ పార్టీ భవిష్యత్ కోసం అటు బడుగు బలహీన వర్గాల ప్రజల సంక్షేమం కోసం, సమస్యల పరిష్కారాల కోసం ప్రతిక్షణం పని చేస్తున్నారని అన్నారు. జీవితాంతం పేదల సంక్షేమం, సామాజిక న్యాయం, సమానత్వం కోసం పోరాడిన అపూర్వ నాయకుడని, ఆయన నాయకత్వం వల్లే కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా బలపడుతూ, యువతకు స్ఫూర్తిగా నిలుస్తోందన్నారు. ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలిచి, అన్ని వర్గాల ప్రజల హక్కుల కోసం నిరంతరం పోరాటం చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీలో ఐక్యతకు, ప్రజాసేవకు ప్రతీక అని ఆయన చూపుతున్న మార్గంలో తెలంగాణ కాంగ్రెస్ యువత కట్టుబడి పనిచేస్తోందన్నారు. ప్రజల కోసం ఆయన చేసిన సేవలు స్ఫూర్తిదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ వెంకటేష్, సేవాదళ్ మండల అధ్యక్షులు లక్ష్మయ్య, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు బాలరాజు, ఎస్సి సెల్ మండల అధ్యక్షులు అశోక్, వర్కింగ్ అధ్యక్షులు రామచందర్ నాయక్, రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి క్యామ రాజేష్, అసెంబ్లీ ఉపాధ్యక్షులు షాబుద్దీన్, నాయకులు బుచ్చయ్య, జహంగీర్ అలీ, జాంగీర్ బాబా, నరేందర్, నరేష్, పాండు, హీరాసింగ్, సందీప్, తులసి రామ్, శ్రీను, భరత్ యాదవ్, వెంకటయ్య, జంగయ్య, చెంద్రయ్య, గాంధీ, సేవ్యా, రాములు, మహేష్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# నేషనల్ స్టార్ ఎక్సలెన్స్ అవార్డు అందుకున్న టి చైతన్య మాస్టర్

- సినీ హీరో భాను చందర్ చేతుల మీదుగా గౌరవం....
- చైతన్య మాస్టర్‌కు నేషనల్ స్టార్ ఎక్సలెన్స్ అవార్డు -ఆయుష్ అకాడమీకి గర్వకారణం....





**దేవరకొండ టౌన్ జులై 21 క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** సినీ హీరో భాను చందర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న టి. చైతన్య మాస్టర్ మార్షల్ ఆర్ట్స్ రంగంలో ప్రాముఖ్యతబిపొంది ప్రత్యేకతగా నిలిచారు. జూలై 20 ఆదివారం రోజు , విజయవాడలోని గుజ్జల సరళాదేవి ఫంక్షన్ హాల్ లో "నేషనల్ స్టార్ ఎక్సలెన్స్ అవార్డు" కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. దేశం నలుమూలల నుండి వచ్చిన మార్షల్ ఆర్ట్స్ మాస్టర్లు, విద్యావేత్తలు, యువ నాయకులు మరియు సేవా రంగంలో ప్రత్యేక కృషి చేసిన వ్యక్తులకు ఈ అవార్డులు ప్రదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రముఖ సినీ నటుడు భాను చందర్ ముఖ్య అతిథిగా హాజరై, అవార్డు ప్రదానోత్సవం మరియు నేషనల్ ఆల్ స్టైల్ మార్షల్ ఆర్ట్స్ చాంపియన్‌షిప్ ఏ వి ను ఆవిష్కరించారు. ఈ గొప్ప కార్యక్రమాన్ని చీఫ్ ఆర్గనైజర్ సిఫు గల్లా రూఫాస్ పాల్ ఆధ్వర్యంలో ఎంతో అట్టహాసంగా నిర్వహించడమైంది. ఆయన మార్షల్ ఆర్ట్స్ అభివృద్ధికి చేస్తున్న కృషి ప్రశంసనీయమైనది. ఈ వేడుకలో ప్రత్యేకంగా టీ. చైతన్య మాస్టర్, ఫౌండర్ - డైరెక్టర్ ఆయుష్ కరాటే అకాడమీ ఆఫ్ ఇండియా కి మార్షల్ ఆర్ట్స్ అభివృద్ధికి చేసిన విశేష సేవలకి గుర్తింపుగా నేషనల్ స్టార్ ఎక్సలెన్స్ అవార్డు లభించింది. ఈ ఘనతకు ఆయన శిష్యులు, అభిమానులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎన్నో విభాగాల్లో శ్రమిస్తున్న మాస్టర్లు, యువ ప్రతిభావంతులు "నేషనల్ స్టార్ ఎక్సలెన్స్ అవార్డు. షైనింగ్ స్టార్ అవార్డు లు అందుకున్నారు. అవార్డు గ్రహీతలను ప్రేక్షకులు ఉత్సాహంగా అభినందించారు. సినీ హీరో భాను చందర్ మాట్లాడుతూ... ఇలాంటి అవార్డులు యువతకు పెద్ద ప్రోత్సాహాన్ని ఇస్తాయి. ప్రతిభను గుర్తించి గౌరవించడం గొప్ప విషయం. నేను భాగస్వామ్యం కావడం గర్వంగా భావిస్తున్నాను. అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఈ సంవత్సరం నవంబర్ 9, 2025 న తెలంగాణ రాష్ట్రం, నల్గొండ జిల్లా, దేవరకొండ లో నిర్వహించనున్న నేషనల్ ఆల్ స్టైల్ మార్షల్ ఆర్ట్స్ చాంపియన్‌షిప్ కి సంబంధించిన అధికారిక ప్రకటన మరియు ఏ వి ప్రారంభం ఘనంగా జరిగింది. ఈ పోటీకి చీఫ్ ఆర్గనైజర్ తేజవత్ చైతన్య మార్గనిర్దేశకులుగా వ్యవహరిస్తున్నారు. కార్యక్రమం చివర్లో సాంస్కృతిక కార్యక్రమాలు, జ్ఞాపికలు, మరియు పలువురు గురువుల నుంచి ప్రేరణాత్మక ప్రసంగాలతో ముగిసింది.

# వలిశెట్టి పద్మశ్రీ మృతి బాధాకరం : మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :** రంగారెడ్డి జిల్లా వైద్య శాఖలో పిహెచ్ఎస్ గా పని చేస్తున్న వలిశెట్టి పద్మశ్రీ మృతి చాలా బాధాకరమని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. సోమవారం బడంగ్ పేట్ లో పద్మశ్రీ మృత దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా రవీంద్ర కుమార్ మాట్లాడుతూ ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ఆయన భగవంతుని ప్రార్థించారు. ఆమె మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపారు.





# ట్రాక్టర్ బోల్తా పడి వ్యక్తి మృతి

**సంస్థాన్ నారాయణపురం, జూలై 21 (క్రైమ్ మిర్రర్) :** ట్రాక్టర్ బోల్తా పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన నారాయణపురం మండలంలోని కడిలబాయి తండా లో జరిగింది. పోలీసులు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం చౌటుప్పల్ మండలంలోనీ పిల్లలపహాడ్ గ్రామానికి చెందిన దండుగుల రంజిత్ కంప్రెషర్ ట్రాక్టర్ పై డ్రైవర్ గా పనిచేస్తున్నాడు. ట్రాక్టర్ పని నిమిత్తం ఆరుట్ల గ్రామానికి వెళ్తుండగా రాచకొండ ప్రాంతంలోనీ కడీలబావి తండ మూలమలుపు వద్ద ఎదురుగా డీసీఎం వస్తుండడంతో ట్రాక్టర్ ను రోడ్డు దింపే క్రమంలో ప్రమాదవశాత్తు పక్కన ఉన్న గుంతలో పడిపోయింది. ట్రాక్టర్ బోల్తా పడడంతో రంజిత్ అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్య ముగ్గురు కూతుర్లు ఉన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు తో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# సంధ్య మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంబించిన- ఎమ్మెల్యేలు

**భువనగిరి,జులై 21(క్రైమ్ మిర్రర్):** భువనగిరి పట్టణ కేంద్రంలో సంధ్య మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, డెంటల్ హాస్పిటల్ ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య, భువనగిరి శాసనసభ్యులు కుంభ అనిల్ కుమార్ రెడ్డి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంధ్య నర్సింగ్ హొమ్ పేరిట గత 25 సంవత్సరాలుగా జిల్లా ప్రజలకు సేవలు అందిస్తున్న సంధ్య హాస్పిటల్ యాజమాన్యానికి శు భాకాంక్షలు తెలిపారు. అధునాతన పరికరాలతో అనుబవజ్ఞులైన వైద్య బృందం, నర్సింగ్ బృందంచే వైద్య సేవలు అందిస్తారని అన్నారు. సంధ్య మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌లో జనరల్ సర్జన్, జనరల్ ఫిజిషియన్, డయాబెటాలజిస్ట్, లాపరోస్కోపిక్ సర్జన్, గైనకాలజిస్ట్, ఆర్తో పెడిక్ సర్జన్, స్కిన్ స్పెషలిస్ట్, కార్డియాలజిస్ట్, ఈ ఎన్‌టిసర్జన్, డెంటల్ సర్జన్‌ల పర్యవేక్షణలో రోగులకు చికిత్స అందిస్తారని జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంధ్య మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ సంధ్యా, డా.ఎం సుధీర్ రెడ్డి, డా. వి. సాయి కిరణ్,హాస్పిటల్ మార్కెటింగ్ మేనేజర్ కర్తల శ్రీనివాస్,యాజమాన్యం పాల్గొన్నారు .



# మానవత్వాన్ని చాటిన ఊరిపక్క

- ఉచిత వైద్యాన్ని అందించి మనసును గెలిచిన నేత..
- నిస్వార్థమైన ఆయన సేవను కొనియాడిన మండల ప్రజలు.



**మర్రిగూడ(క్రైమ్ మిర్రర్):** ఆయనొక రాజకీయ నాయకుడు... ప్రజా క్షేత్రంలో పదవిని పొంది ప్రజలకు అయిదు సంవత్సరాలు సేవలు అందించిన వ్యక్తి. అంతే కాదండోయ్ డబ్బున్న రాజకీయానికి ఆయన విరోధనే చెప్పుకోవాలి. తనకున్న స్తామతతోనే ప్రజలకు ఏదో ఒక్కటి చెయ్యాలని దృఢ సంకల్పం ఉన్న వ్యక్తి. తాను ఉన్న రాజకీయ పార్టీలో తనకంటూ ఒక పేరును సంపాదించుకొని, అసలుసిసలైన నాయకత్వంతో ప్రజల కోసం, నిత్యం ఏదో ఒక కార్యక్రమాన్ని ముందేసుకొని నడిపిస్తుంటాడు. దళిత సామాజిక వర్గంలో పుట్టినప్పటికి, పై స్థాయిలో ఆలోచిస్తూ, ఉన్నత నిర్ణయాలతో ముందుకు సాగే ఆ నేత గురించి ఒకసారి చర్చించుకుందాము. మండలంలోని నామాపురం ఎంపిటిసిగా ప్రజలకు సేవలు అందించిన, ఊరిపక్క సరితానాగేష్ అంటే, గ్రామంలోనే కాదు మండలంలో కూడా ఒక బ్రాండ్ అనే చెప్పుకోవాలి. ఒక పక్క రాజకీయం చేస్తూనే, మరో పక్క ప్రజలకు ఏదో ఒక రకమైన సేవలు అందిస్తూ తనకంటూ ఓ ముద్రను వేసుకున్నాడు ఈ నేత. అయిదు సంవత్సరాలు ప్రభుత్వం నుండి వచ్చిన ఫండ్ తో, అభివృద్ధి పనులు చేసి అందరి మన్ననలు పొందిన ఆయన, తన ఖాతాలో మరో మానవత్వపు గుర్తును ముద్రించుకున్నారు. మేటిచందాపురం గ్రామానికి చెందిన మండారి యాదయ్య గత



కొన్ని సంవత్సరాలుగా, హెర్నియా హైడ్రోసెల్ తో బాధపడుతూ, మంచానికే పరిమితమయ్యాడు. ఆపరేషన్ చేసుకుందామంటే ఆర్థిక పరిస్థితి బాలేక ఆగిపోయిన మండారి యాదయ్య కుటుంబానికి , ఊరిపక్క సరితనాగేష్ ఆధారమయ్యాడు. సహచరుల ద్వారా సమాచారం తెలుసుకొని, 50వేల రూపాయల ఆర్థిక సహకారంతో, ఉచితంగా వైద్యాన్ని అందించి ప్రజల మనసును దోచుకున్నారు. పుణ్యానికి వస్తే, పాపం చేసైనా సొమ్మును దోచుకోవాలని చూసే ఈ కాలంలో, మానవత్వాన్ని చాటి నాగేష్ చేసిన సేవకు మండల ప్రజలు అభినందించారు. మండారి యాదయ్య సంపూర్ణ ఆరోగ్యంతో ఇంటికి పంపి వారి కుటుంబానికి దైవంగా మారారు. నాగేష్ మనసు వెన్న వంటిది, ఆపద అంటే కరిగిపోయి కండ్లల్లో పెట్టుకుంటాడని ప్రజల అభిప్రాయం. నగేష్ అందించిన సేవకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. మండల ప్రజలు నాయకుడివంటే నువ్వే అన్న అంటూ సోషల్ మీడియా వేదికగా పొగడ్తలతో ముంచెత్తారు.

# స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి..

- కష్టపడి పని చేసే వారికే పార్టీ పదవులు..
- చేవెళ్ల, పరిగి ఎమ్మెల్యేలు కాలే యాదయ్య..టీ. రామ్మోహన్ రెడ్డి.
- నవాబ్ పేట్ మండల అధ్యక్షులుగా రెండవ సారి మేడిపల్లి వెంకటయ్య ఎన్నిక..
- శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు ఎమ్మెల్యేలు.



**క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని,పార్టీ కోసం కష్టపడి పని చేసే వారికే పార్టీలో పదవులు దక్కుతాయని చేవెళ్ల,పరిగి శాసనసభ్యులు కాలే యాదయ్య,టి.రామ్మోహన్ రెడ్డి అన్నారు.సోమవారం హైదరాబాద్ లో కాంగ్రెస్ పార్టీ నవాబ్ పేట్ మండల అధ్యక్షులుగా రెండవ సారి మేడిపల్లి వెంకటయ్యను మాజీ ఎమ్మెల్సీ యాదవ రెడ్డితో కలిసి చేవెళ్ల,పరిగి ఎమ్మెల్యేలు కాలే యాదయ్య,టి.రామ్మోహన్ రెడ్డి ప్రకటించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ఎన్ని ఎదురు దెబ్బలు తిన్నా నిలబడి గెలుస్తుండటానికి కార్యకర్తలే కారణమని చెప్పారు.త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు రానున్నాయని,పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా మండల అధ్యక్షులు,కార్యకర్తలు ముందుకుసాగాలని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఇంటింటికీ తీసుకెళ్లాల్సిన బాధ్యత కార్యకర్తలపైనే ఉందని సూచించారు.ఆర్థిక ఇబ్బందులున్నా సంక్షేమ పథకాలను ఆపడం లేదని గుర్తుచేశారు.అర్హులైనవారందరికీ ఇందిరమ్మ ఇండ్లు వస్తాయని చెప్పారు.బీసీలకు 42శాతం రిజర్వేషన్లు చారిత్రాత్మకమని తెలిపారు.అనంతరం మండల అధ్యక్షులుగా మరోసారి ఎన్నికైన మేడిపల్లి వెంకటయ్యకు ఎమ్మెల్యేలు,నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం మేడిపల్లి వెంకటయ్య మాట్లాడుతూ మరోసారి మండల అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ప్రకటించిన ఎమ్మెల్యే కాలే యాదయ్యకు,పరిగి ఎమ్మెల్యే జిల్లా అధ్యక్షులు రామ్మోహన్ రెడ్డికి,మాజీ ఎమ్మెల్సీ యాదవ్ రెడ్డిలకు,మండల నాయకులకు ధన్యవాదములు అన్నారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ రాంరెడ్డి,గుడ్డి మల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుగారి వెంకట్ రెడ్డి,బీ బ్లాక్ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ సామ వెంకట్ రెడ్డి,ఉపాధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి,సజీవ్ రెడ్డి,బీసీ సెల్ అధ్యక్షులు శ్రీధం తదితరులు పాల్గొన్నారు.



## ఆషాడమాస బోనాల పండుగ సందర్బంగా అమ్మవారిని దర్శించుకున్న జిల్లా గణేష్

**కూకట్ పల్లి, జులై 21 (క్రైమ్ మిర్రర్) :** శేరిలింగంపల్లి నియోజకవర్గ ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలో గల ఎల్లమ్మ, పోచమ్మ, మహంకాలమ్మ, మరెమ్మ, నాగమ్మ దేవాలయాల్లో నిర్వహించిన ఆషాఢమాస బోనాల పండుగ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వాన మేరకు సీనియర్ నాయకులు జిల్లా గణేష్ అమ్మవారి దర్శనం చేసుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులు మన అందరిపైన ఉండాలని అందరూ సుఖసంతోషాలతో ఆనందంగా ఉండేవిదంగా అమ్మవారి చల్లని చూపు అందరి పైన ఉండాలని వారుఅన్నారు. ఈ కార్యక్రమంలో మహేష్, సంగమేష్, రవీందర్, యాదగిరి శ్రీను, జనార్దన్, మల్లేష్, నాగరాజు, రవి, వెంకటకృష్ణ, రాజు, నరేష్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## 150ఏళ్లుగా ముద్దపురం కుటుంబం ఘటాలు సమర్పించడం అదృష్టంగా ఉంది

**ప్రముఖ సమాజ సేవకులు ముద్దపురం సహదేవ్ గౌడ్**

**కూకట్ పల్లి, జులై 21 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని ఫతేనగర్ లో వందల ఏళ్ల నాటి చరిత్ర గల దేవాలయంగా ప్రసిద్ధిగాంచిన అమ్మవారికి150గా ఏళ్లు శ్రీ పోచమ్మ తల్లికి మొదటి ఘటం సమర్పించడం చాలా అదృష్టంగా ఉందని ముద్దపురం సహదేవ్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ముద్దపురం సహదేవ్ మాట్లాడుతూ బోనాల పండుగ ఉత్సవాన్ని పురస్కరించుకొని ప్రతి ఏటమాదిరిగానే ఈసారి కూడా అమ్మవారికి ఘటం సమర్పించడం పూర్వజన్మ అదృష్టంగా భావిస్తున్నానని, ఆ అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలని యావత్ రాష్ట్ర ప్రజలంతా సుఖశాంతులతో అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కంచి మహేందర్, కే.రమేష్, కే.అనిల్, కే.రాజు పటేల్, కే.పాండు, వారాల స్వామి, శివ, అభినవ్, వరుణ్ పాల్గొన్నారు.



# వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సమావేశాలను జయప్రదం చేయండి

**జిల్లా ఉపాధ్యక్షులు పల్లెర్ల అంజయ్య**



**భువనగిరి, జూలై 21(క్రైమ్ మిర్రర్):** ఈనెల 23, 24 తేదీలలో బీబీనగర్ మండల కేంద్రంలో జరుగుతున్న తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సమావేశాలను జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పల్లెర్ల అంజయ్య ఒక ప్రకటన ద్వారా తెలిపారు. అట్టడు వర్గాల హక్కుల కోసం కూలి పెంచాలని, భూమి పంచాలని, జాతీయ గ్రామీణ ఉపాధి పథకాన్ని పరిరక్షించాలని నిరంతరం అనేక పోరాటాలు నిర్వహిస్తూ వ్యవసాయ కార్మికులకు, పేదలకు అండగా నిలుస్తుంది వ్యవసాయ కార్మిక సంఘమని అన్నారు. 1936 లో ఏర్పడిన వ్యవసాయ కార్మిక సంఘం గ్రామీణ స్థాయిలో పెత్తందార్లు కొనసాగిస్తున్న ఆర్థిక దోపిడీకి, శ్రమ దోపిడీకి, సామాజిక అణిచివేతకు, కుల వివక్షతకు వ్యతిరేకంగా అనేక పోరాటాలు నిర్వహించిందని తెలిపారు. దేశవ్యాప్తంగా మిగులు భూములను పేదలకు పంచాలని పోరాడి భూమిలేని పేదలకు లక్షలాది ఎకరాల భూమిని పంచిన చరిత్ర వ్యవసాయ కార్మిక సంఘానికి ఉందని అన్నారు. స్వాతంత్రం వచ్చి 77 సంవత్సరాలు గడుస్తున్నా నేటికీ ఇంకా అనేక మందికి ఇండ్లు, ఇండ్ల స్థలాలు, దున్నుకొని జీవించడానికి సెంట్ భూమి కూడా లేని వారు లక్షలాదిగా ఉన్నారని ఆవేదన వెలిబుచ్చారు. కేంద్రంలోని బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేస్తూ నిరుద్యోగాన్ని పెంచుతుందని తెలిపారు. ఎన్నో పోరాటాల ఫలితంగా వచ్చిన గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ఎత్తివేయాలనే కుట్రలో భాగంగా ప్రతి బడ్జెట్లో నిధులు తగ్గిస్తూ కొత్త కొత్త జీవోలు తెచ్చి ఉపాధికి ఉరి పెడుతుందని విమర్శించారు. మరోవైపు నిత్యవసర వస్తువుల ధరలు పెంచి, ప్రజా పంపిణీ వ్యవస్థనే లేకుండా చేయాలని చూస్తుందని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విధానాలపైన, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న భూ సమస్యలపైన పోరాటాలను రూపొందించడానికి బీబీనగర్ లో నిర్వహిస్తున్న రాష్ట్రకమిటీ సమావేశాల్లో చర్చిస్తారని తెలియజేశారు. ఈ సమావేశాలకు ముఖ్య అతిథులుగా అఖిల భారత వ్యవసాయ కార్మిక జాతీయ ప్రధాన కార్యదర్శి బి. వెంకట్, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి. నాగయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్. వెంకట్రాములుతో పాటు రాష్ట్ర కమిటీ సభ్యులు కూడా పాల్గొంటున్నారని తెలియజేశారు.



# తెలంగాణ రాష్ట్రంలో బోనాల పండుగకు ప్రత్యేక గుర్తింపు ఉంది

**పిఏసి చైర్మన్, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, మాజీ ఎంపీ రంజిత్ రెడ్డి**

**కూకట్ పల్లి, జూలై 21 (క్రైమ్ మిర్రర్) :** తెలంగాణ రాష్ట్రంలో బోనాల పండుగకు ప్రత్యేక గుర్తింపు ఉందని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, పిఏసి చైర్మన్, అరికెపూడి గాంధీ, మాజీ ఎంపీ రంజిత్ రెడ్డి అన్నారు. సోమవారం వివేకానంద నగర్ రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి, చేవెళ్ల మాజీ ఎంపీ రంజిత్ రెడ్డి, శేర్లింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ పిఏసి చైర్మన్ ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి బోనాల జాతర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మియాపూర్ కార్పొరేటర్ శ్రీకాంత్, శ్రీనివాస్, సంజీవరెడ్డి, రాజు యాదవ్, శ్రీధర్ రావు, లక్ష్మయ్య, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణాలో అమ్మవార్ల ఫలహారం బండ్లు యువతలో ఆత్మగౌరవాని, ఐక్యతను, భక్తి శ్రద్ధలను పెంపొందిస్తాయి

**అమ్మ వారి కృపా కటాక్షాలు ఎల్లవేళల ప్రజలపై ఉండాలి**

**టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం**



**కూకట్ పల్లి, జూలై 21 (క్రైమ్ మిర్రర్) :** బోనాల పండగ పర్వదినాన్ని పురస్కరించుకొని కూకట్ పల్లి నియోజకవర్గం పలు డివిజన్ లలో నిర్వహించిన ఫలహారం బండ్ల ఊరేగింపులో టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ ఉత్సవాలు, జాతరలు మన సంస్కృతికి సంప్రదాయాలకు ప్రతీకలుగా నిలుస్తాయియన్నారు. నేటి తరం యువతకు వీటి గురించి తెలియజేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. అనంతరం ఊరేగింపులో కళాకారుల నృత్యాలు, పోతరాజుల విన్యాసాలు, డీజే పాటలతో, డప్పుల వాయిద్యాల ఎంతగానో చూపరులను ఆకట్టుకున్నాయి. మహిళలు, చిన్నారులు, యువకుల ఎంతో ఉత్సాహంగా వెంట రాగా ఊరేగింపులు ఎంతో కన్నుల పండుగ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ పుష్పా రెడ్డి, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, బేగంపేట శ్రీనివాస్ రెడ్డి, బాలాజీనగర్ డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజ్ పుత్, గాజుల మహేష్ గౌడ్, సాయి, కలికోట శంకర్, బాలరాజ్, శ్రవణ్, మల్లేష్ యాదవ్, ఎల్లేష్ యాదవ్, నరసింహ యాదవ్, కుమార్ యాదవ్, సప్పిడి భాస్కర్, రమాదేవి, గంధం చంద్రశేఖర్, అరుణ్ గౌడ్, బాకీ, రాకేష్, పర్వేజ్, అనిల్ యాదవ్ బత్తుల, శ్రీ జై భవాని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ బండారి నవీన్ గౌడ్, యాదవ సంఘం సభ్యులు, ఉదయ్ మిత్రమండలి, అంజి రెడ్డి, రవి ముదిరాజ్, పుష్ప రాజ్, మైకేల్, శ్రీధర్ గౌడ్, రాము గౌడ్, శంకర్, రామేశ్వర్ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఆధునిక జీవనశైలిలో ఆరోగ్యంపై ప్రతి ఒక్కరూ ప్రత్యేక శ్రద్ధ చూపించాలి

**లోకాయుక్త డీఎస్పీ విద్యాసాగర్, టెంట్ హౌస్ సమ్మెట ప్రసాద్**

**కూకట్ పల్లి, జూలై 21 (క్రైమ్ మిర్రర్) :** శేర్లింగంపల్లి నియోజకవర్గం, హైదర్‌నగర్ డివిజన్ ఆదిత్యనగర్ కమిటీ హాల్‌లో ప్రసాద్ హాస్పిటల్ సౌజన్యంతో గణేష్ ప్యాకర్స్ అండ్ మూవర్స్, టెంట్ హౌస్ వారి ఆధ్వర్యంలో ఉచిత మెగా ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని లోకాయుక్త డీఎస్పీ విద్యాసాగర్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా టెంట్ హౌస్ సమ్మెట ప్రసాద్ మాట్లాడుతూ ఆధునిక జీవనశైలిలో ఆరోగ్యంపై ప్రతి ఒక్కరూ ప్రత్యేక శ్రద్ధ చూపించాలని, శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుకునే దిశగా ఇలాంటి హెల్త్ క్యాంపులు ఎంతో అవసరం" అన్నారు. శిబిరంలో ఈసీజీ, 2డి ఎకో, ఎక్స్‌రే, బీపీ, షుగర్, కంటి పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి కళ్లజోడులు, ఔషధాలు కూడా ఉచితంగా పంపిణీ చేశారు. ఈ హెల్త్ క్యాంప్‌లో 400 మందికి పైగా కాలనీ వాసులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్ హాస్పిటల్ డాక్టర్స్, స్టాఫ్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



# కామ్రేడ్ అచ్యుతానందన్ మృతికి

**తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం తరపున సంతాపం**



**భువనగిరి, జూలై 21(క్రైమ్ మిర్రర్):** కేరళ మాజీ ముఖ్యమంత్రి కామ్రేడ్ వివిఎస్ అచ్యుతానందన్ మృతికి తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ తరపున సంతాపాన్ని ప్రకటిస్తున్నామని జిల్లా అధ్యక్ష , ప్రధాన కార్యదర్శి బొల్లు యాదగిరి, కొండమడుగు నర్సింహా ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. కామ్రేడ్ అచ్యుతానందన్ కమ్యూనిస్ట్ ఉద్యమంలో అత్యుత్తమ నాయకుడు, అనుభవజ్ఞుడని కేరళతో పాటు వివిధ ప్రాంతాలలో జరిగిన వివిధ పోరాటాలకు నాయకత్వం వహించిన సమర్థుడైన నాయకుడని తాను పని ప్రారంభించిన ఆస్పిన్వాల్ కంపెనీలో కొబ్బరి కార్మికులను సంఘటితం చేయటం ద్వారా ఆయన తొలిసారిగా ట్రేడ్ యూనియన్ ఉద్యమంలో పోరాటాలు నడిపి కార్మికులకు అండగా నిలబడ్డారని అన్నారు. భూస్వాములచే దారుణమైన దోపిడీకి గురవుతున్న కుట్టనాడ్‌లోని వ్యవసాయ కార్మికులతో కలిసి పని వారి హక్కుల కోసం నిలబడ్డారని, ట్రావెన్‌కోర్ దివాన్‌కు వ్యతిరేకంగా పున్నప్రా - వాయలార్ తిరుగుబాటు సమయంలో కీలక పాత్ర పోషించారని తెలిపారు. కేరళ అసెంబ్లీకి ఏడు పర్యాయాలు ఎన్నికయ్యారని, రెండు పర్యాయాలు ప్రతిపక్ష నాయకుడిగానూ, 2006 నుండి 2011 వరకు ముఖ్యమంత్రిగానూ పనిచేశారని ముఖ్యమంత్రిగా ఆయన పదవీకాలం అంతా శ్రామికుల, పేదల సంక్షేమం కోసమే పని చేసారని అన్నారు. ఆయన జీవితం మొత్తం కార్మికులు, కర్షకులు, వ్యవసాయ కూలీల హక్కుల కోసం, సామాజిక సమస్యల పరిష్కారం కోసం అనేక ఉద్యమాలకు నాయకత్వం వహించి పోరాడిన గొప్ప యోధుడని వారి మరణం ప్రజా ఉద్యమాలకు తీరనిలోని వారి మృతికి జోహార్లు అర్పిస్తూ వారి కుటుంబ సభ్యులకు తమ హృదయపూర్వక సంతాపాన్ని తెలియజేస్తుమని తెలిపారు.

# తెలంగాణ ఉద్యమ సమయంలో జీరో గా ఉన్న మీరు వేల కోట్లు ఎలా సంపాదించారు...?

- 10 సంవత్సరాల బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మీరు చేసిన అరాచకాలు ఎన్నో ఎన్నెన్నో
- కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వాన్ని ఓరవలేకపోతున్నారు
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మైనంపల్లి హనుమంతరావు పైన చేసిన వ్యాఖ్యలపై మండిపడ్డ కాంగ్రెస్ పార్టీ నాయకులు

**కుత్బుల్లాపూర్, జూలై 20 (క్రైమ్ మిర్రర్):** తెలంగాణ రాష్ట్రం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై, మాజీ ఎమ్మెల్యే %డ% మల్కాజ్గిరి నియోజకవర్గ ఇంచార్జి మైనంపల్లి హనుమంత్ రావు పై కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ చేసిన అనుచిత వ్యాఖ్యలు ఖండిస్తూ బహదూర్ పల్లి కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు సాదు యాదవ్ పత్రికాముఖంగా తెలియజేశారు. ఈ సందర్భంగా సాదు యాదవ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ శంబీపూర్ రాజు మైనంపల్లి హనుమంత్ రావు ని అయన మోచేతి నీళ్లు తగిన మీరు ఆయనని అనేంత స్థాయి మీకు లేదు తెలంగాణ ఉద్యమం చేసినపుడు మీది ఎ స్థాయి మరి ఇప్పుడు మీదగ్గరా వేల కోట్ల ఎల? సంపాదించారు. అలాగే తెలంగాణ ఉద్యమ నాయకులకు మీరు చేసింది శూన్యం...కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనుల వల్ల ఓర్వలేక లేని పోనీ ఆరోపణలు చేస్తున్న బి ఆర్ ఎస్ నాయకులకు త్వరలోనే ప్రజలు తగిన బుద్ధి చెప్పే రోజులు తొందర్లోనే ఉన్నాయని హెచ్చరించారు. మి ప్రభుత్వం 10 సంవత్సరాలు ప్రజలకు చేసింది శూన్యం. మా కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఫ్రీ బస్సు ,ఉచిత కరెంటు ,రైతు రుణమాఫీ , ఇందిరమ్మ ఇల్లు,పేద ప్రజలు కడుపు నిండా అన్నం తినాలి అనే సంకల్పంతో ప్రతి ఒక్కరికి సన్న బియ్యం ఇవ్వడం జరిగింది. బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించింది మా ప్రభుత్వం, ఇవన్నీ చూసి ఓర్వలేక ప్రజలను తప్పు దోవ పట్టిస్తున్నారు. కాబట్టి ఇకనైనా మీరు అసభ్యకరమైన పదాలు వాడితే చూస్తూ ఊరుకోము తస్మాత్ జాగ్రత్త అని కాంగ్రెస్ నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ అధ్యక్షులు కుమార్ యాదవ్, పిట్ల శ్రీనివాస్ ,అచ్చునాయక్, సురేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.




# రాహుల్ వ్యాఖ్యలు అర్ధరహితం

- ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో భారత్ 4స్థానం మోడీజీ కృషి వల్లనే
- బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్.

**క్రైమ్ మిర్రర్ పెగడపెల్లి:** మేక్ ఇండియా పేరుతో చైనా నుండి విడిభాగాలు తెచ్చి ఇండియాలో అసెంబుల్ చేస్తున్నారని భారతదేశంలో తయారయ్యే 80శాతం ఎలెక్ట్రానిక్ వస్తువులు చైనా నుండి దిగుమతి చేసుకుంటున్నవేనని సొంత దేశం పరువు తీసే విధంగా రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు అర్ధరహితమని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్ విమర్శించారు.ఆత్మ నిర్భర్ లో భాగంగా మేక్ ఇండియా, మేడ్ ఇండియా స్కిల్ ఇండియా పేరుతో స్వదేశీ పరిజ్ఞానంతో తయారు చేస్తున్న భారత ఉత్పత్తులకు ప్రపంచంలో అత్యంత ఆదరణ పెరుగుతుందని దీనిని జీర్ణించుకోలేక కాంగ్రెస్ నాయకులు చౌకబారు విమర్శలు చేస్తున్నారని అన్నారు.60 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో భారత్ ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో 11వ స్థానంలో ఉంటే మోడీజీ ప్రధాని అయ్యాక పదకొండేళ్లలో భారత ఆర్థిక వ్యవస్థ నాలుగవ స్థానానికి చేరుకున్న



విషయం రాహుల్ గాంధీ గుర్తెరగాలి అన్నారు. కాంగ్రెస్ హయంలో దేశ రక్షణకు సంబంధించిన ఆయుధాలు కావాలన్న సెల్ ఫోన్లు కావాలన్న విదేశాల మీద ఆధార పడి దిగి చేసుకున్నాని కానీ ఇప్పుడు భారతదేశంలో తయారు చేస్తున్న ఉత్పత్తులు ఐ ఫోన్లకు, ఆయుధ సంపత్తికి విపరీతమైన డిమాండ్ పెరిగిందన్న విషయం తెలుసుకోవాలని అన్నారు. దేశాన్ని,ధర్మాన్ని, భారత ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగబద్ధంగా స్వయం ప్రతిపత్తి కలిగిన సంస్థలను అవమాన పరచడం రాహుల్ గాంధీకి అలవాటైందని అన్నారు. ఇలాంటి రాజకీయ పరిపక్వత లేని దేశభక్తి లేని నాయకులను భావి ప్రధానిగా కాంగ్రెస్ పార్టీకి ఊహించుకోవడం హాస్యాస్పదంగా ఉందని ఎద్దేవా చేశారు.

# భారీ కొండచిలువతో కుటుంబీకులు భయందోళన

**స్నేక్ సొసైటీ అధ్యక్షులు చిర్ల కృష్ణ సాగర్**

**పెబ్బేరు జూలై21 (క్రైమ్ మిర్రర్):** పెబ్బేరు మండలం చెలిమిళ్ళ గ్రామంలోని ఓ నివాసంలో కొండచిలువను స్నేక్ సొసైటి అధ్యక్షులు చీర్ల కృష్ణ సాగర్ పట్టుకున్నారు. వివరాల్లోకి వెళితే పెబ్బేరు మండలం చెలిమిళ్ళ గ్రామంలో పెళ్లూరి కృష్ణయ్య మూడో సంతానమైన పెళ్లూరు చెన్నకేశవులు ఆదివారం రాత్రి భోజనం చేసి 10 గంటల సమయంలో ఇంటికి వచ్చి వరండాలో పరుపులు వేసుకొని పడుకోన్నాడు గాడ నిద్రలోకి జారుకున్నాడు సరిగ్గా తెల్లవారుజామున 3:45 గంటల సమయంలో కుక్కలు అరుస్తున్న శబ్దాని విని లేచి పడుకున్న పరుపులో ఏదో కదులుతున్నట్లు గ్రహించి చూడగా బుష్,బుష్ అని శబ్దాలను విని పక్కన చూడగా పరుపు పక్కనే కొండచిలువను చూసి తీవ్ర భయాందోళనకు గురై వెంటనే పెద్ద నాయన సాయన్నకు సమాచారం ఇవ్వడంతో ఏమి చేయాలో దిక్కుతోచని పరిస్థితుల్లో ఇంటి పక్కలో ఉన్న పెళ్లూరు మల్లేష్ కి సమాచారం ఇవ్వగా వనపర్తి జిల్లా కేంద్రంలో ఉన్న సాగర్ స్నేక్స్ సొసైటీ అధ్యక్షులు చీర్ల కృష్ణసాగర్ కి తెల్లవారుజామున 4గంటల సమయంలో ఫోన్ ద్వారా సమాచారం ఇవ్వగా వెంటనే అతని శిష్య బృందాన్ని వెంటబెట్టుకొని చెలిమిళ్ళ గ్రామం కృష్ణయ్య ఇంటికి చేరుకొని ఇంటి మెట్ల కింద దాగి ఉన్న కొండచిలువను ఎంతో కష్టపడి సురక్షితంగా బంధించడంతో గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు.కృష్ణ సాగర్ మాట్లాడుతూ.. .గ్రామస్తులకు ఎవరికైనా ఏ పాములు వన్యప్రాణులు కనబడినతే వెంటనే సంబంధిత ఫారెస్ట్ అధికారులకు తెలియజేయగలరని సూచించారు.బంధించిన కొండచిలువను సురక్షితమైన అడవి ప్రాంతంలో ఫారెస్ట్ అధికారుల సమక్షంలో వదిలివేస్తానని తెలిపారు.కొండచిలువ పొడవు 7 ఫీట్లు, బరువు 13 కేజీలు ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ విజయ్, సాగర్ స్నేక్స్ సొసైటీ సభ్యులు చిలుక కుమార్ సాగర్,అవినాష్ గ్రామస్తులు పాల్గొన్నారు.



# నివాళులర్పించిన సిపిఎం నాయకులు

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** కేరళ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి ,సిపిఎం సీనియర్ నాయకులు అచ్యుతానందన్( 102)అనారోగ్య కారణాల చేత మరణించడం పట్ల తీవ్ర దిగ్భ్రాంతి ,సంతాపం వ్యక్తం చేస్తున్నట్లు ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్యలు తెలిపారు అచ్యుతానందన్ కేరళ ముఖ్యమంత్రి గానే కాకుండా, సిపిఎం వ్యవస్థాపక నాయకుల్లో ఒకరిగా దేశంలో జరిగే అనేక ప్రజా ఆందోళన,పోరాట కార్యక్రమాల్లో నాయకత్వం వహించి, సమస్యల పరిష్కారం కోసం కృషి చేశారని అన్నారు. వారి మరణం సిపిఎం పార్టీకే కాకుండా వామపక్ష ఉద్యమానికి తీరని లోటు అని అన్నారు.దేశం ఒక గొప్ప రాజకీయ నాయకున్ని కోల్పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.

# కాంగ్రేస్ పార్టీలో ఇమడ లేక సొంత గూటికి కాంగ్రెస్ పార్టీ మండల సోషల్ మీడియా ఇంచార్జ్ రామాంజనేయులు

**హత్నూర, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి జూలై 21:** దూరపు కొండలు నునుపు అన్న చందంగా ఉంది నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ వ్యవహారం. కౌడిపల్లి మండలం వెంకట్రావు పేట గ్రామం కాంగ్రెస్ పార్టీ మండల సోషల్ మీడియా ఇంచార్జ్ రామాంజనేయులు కాంగ్రెస్ పార్టీలో జరుగుతున్న తీరుపై అసహనం వ్యక్తం చేశారు. గతంలో 10 సంవత్సరాలు కేసీఆర్ సారధ్యంలో బిఆర్ఎస్ పార్టీలో కొనసాగిన రామాంజనేయులు, తిరిగి 15 మంది నాయకుల తొ కలిసి ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి సమక్షంలో సొంత గూటికి చేరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రజలకు ఏదైనా మంచి చేయొచ్చు అని నమ్మి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. కానీ అతి తక్కువ సమయంలోనే తనకు జ్ఞానోదయం అయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇక మా నర్సాపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీలో క్రొత్తగా చేరిన కార్యకర్తలకు కష్టమొస్తే ఏ నాయకుడికి చెప్పుకోవాలే కూడా తెలియడం లేదని అన్నారు. ఎందుకంటె ఇక్కడ పాత కాంగ్రెస్ సిస్టమ్ ఇంకా నడుస్తుంది. చిన్న కార్యకర్త నుండి పెద్ద నాయకుల వరకు ఇదే పరిస్థితి. ముఖ్యంగ మా కౌడిపల్లి మండలంలో నాయకుడు ఒంటెద్దు పోకడ బిల్డప్ ఎక్కువ బిసినెస్ తక్కువ ఒకరికి సబ్జెక్టు లేదని హెద్దేవా చేస్తూ సోషల్ మీడియాలో రూమర్లు వచ్చాయి. అభివృద్ధి పనులు చేద్దామనే సోయి లేదు కాని, ఇవన్నీ చూస్తూ ఇక ఆ పార్టీలో మనసు చంపుకొని ఇమడలేక కాంగ్రెస్ పార్టీకి గుడ్ బై చెబుతునని రామాంజనేయులు తెలిపారు. నాకు మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జి గా అవకాశం కల్పించిన టీపీసీసీ సోషల్ మీడియా స్టేట్ సెక్రెటరీ మహేష్ కి, జిల్లా సోషల్ మీడియా కోర్డినేటర్ మల్లేష్ కి ధన్యవాదాలు తెలిపారు. చివరగా కౌడిపల్లి మండల అధ్యక్షులు చాలా మంచి వారు వారిని మాత్రం అస్సలు మార్చకండి స్థానిక ఎన్నికలు ఎంపిటిసి జడ్పిటిసి సర్పంచ్ ఎలక్షన్ల వరకు మాత్రం ఖచ్చితంగా ఉంచాలని పేర్కొనడం కొస మెరుపు.





## ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత...

## బాలానగర్ ఏసిపి పింగళి నరేష్ రెడ్డి

**కూకట్ పల్లి, జులై 21 (క్రైమ్ మిర్రర్) :** బాలానగర్ ఏసిపి పింగళి నరేష్ రెడ్డి నూతన పదవీ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా తెలంగాణ స్టేట్ ఓసి సంఘం ప్రధాన కార్యదర్శి వై భాస్కర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఏసిపి నరేష్ రెడ్డి మాట్లాడుతూ ప్రతీ క్షణం ప్రజలకు అందుబాటులో ఉంటానని ఆయన ప్రకటించారు. తన దృష్టికి వచ్చే ఎలాంటి సమస్యలనైనా పరిష్కరించడానికి పోలీసులు సిద్ధంగా ఉండేలా కృషి చేస్తానని ఆయన అన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తానని ఆయన స్పష్టం చేశారు. శాంతిభద్రతల మెరుగుదలకు కృషి జరుగుతుందని ఆశిస్తున్నారు. ఈ కార్యక్రమంలో రమణ, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకుందాం..

**మోకిలా ఎస్ ఐ కోటేశ్వరరావు**



**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి :** తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకుందాం అని మోకిలా ఎస్ ఐ కోటేశ్వరరావు అన్నారు. బోనాల పండుగ సందర్భంగా మండల పరిధిలోని చేరిగూడ గ్రామంలో సోమవారం నిర్వహించిన ఉత్సవాల్లో ఎస్సై పాల్గొని మాట్లాడారు. పండగలను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని ప్రతి ఒక్కరు సుఖసంతోషాలతో మెలగాలని ఆకాంక్షించారు. అనంతరం మహిళలు బోనాలను అలంకరించుకొని డప్పు వాయిద్యాలు పోతురాజుల విన్యాసాలు శివసత్తుల పూనకాల మధ్య అమ్మవారి ఆలయం వద్దకు చేరుకొని నైవేద్యం సమర్పించి మొక్కలు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకుడు శ్రీనివాస్ తోపాటు మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్ కల్పించాలి

**గండిపేట్(క్రైం మిర్రర్):** మహిళలకు 33 శాతం రిజర్వేషన్‌లు కల్పించేందుకు చట్టసభల్లో వెంటనే చర్యలు తీసుకోవాలని రాజేంద్రనగర్ మహిళ అధ్యక్షురాలు పుట్ట రమాదేవి అన్నారు. తెలంగాణ మహిళా కాంగ్రెస్ నేతలు ఢిల్లీలోని ఏఐసీసీ ప్రధాన కార్యాలయం వద్ద సోమవారం ఉదయం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు కేంద్ర ప్రభుత్వం వెంటనే మహిళా రిజర్వేషన్ బిల్లు అమలు చేయాలని, మహిళల ప్రాతినిధ్యం పెంచాలని కోరారు. మహిళలకు న్యాయం జరిగే వరకు పోరాటం ఆగదని నినాదాలు చేశారు.

# సోమవారం పోలీస్ గ్రీవెన్స్ డే లో పలు ఫిర్యాదులను పరిలన.

**సత్వర న్యాయం కోసం చర్యలు- ఎస్పీ శరత్ చంద్ర పవార్**




**నల్లగొండ ప్రతినిధి(క్రైమ్ మిర్రర్):** ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే, పోలీస్ గ్రీవెన్స్ డే లో భాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు, 38 మంది అర్జీదారులతో ఎస్పీ శరత్ చంద్ర పవార్ నేరుగా మాట్లాడి, వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి, బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా పనిచేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామన్నారు. బాధితుల సమస్యలను తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని, పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి, వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్రస్థాయిలో పరిశీలించి, వేగంగా స్పందించి చట్టపరంగా బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. ఫిర్యాదుదారునికి భరోసా, నమ్మకం కలిగించాలని ఈ సందర్భంగా అన్నారు. ఎవరైనా చట్టవ్యతిరేకమైన చర్యలు చేస్తూ, శాంతిభద్రతలకు భంగం కలిగించే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలన్నారు. బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ, నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు

# మన సంస్కృతిని, సంప్రదాయాలను ప్రతిబింబించే పండుగ.

# సమూహ భక్తితో మన సంస్కృతిని భావితరాలకు అందించాలి





**గండిపేట్ :(క్రైమ్ మిర్రర్):** మైలర్ దేవ్ పల్లి డివిజన్ పరిధి మార్కండేయ నగర్ లో బోనాల ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోచమ్మ తల్లి దేవాలయాన్ని విద్యుత్ దీపాలతో అత్యంత భక్తిశ్రద్ధలతో అలంకరించారు. తెల్లవారుజామున అమ్మవారికి అభిషేకం నిర్వహించి, పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం మహిళలు మొక్కులు,ఒడి బియ్యం, బోనం సమర్పించి అమ్మవారిని దర్శించుకున్నారు. పోతారాజుల నృత్యాలతో ఊరేగింపు సందడి చేసి, భక్తి శ్రద్ధలతో అమ్మవారికి బోనం సమర్పించారు. శివశత్తులు జోష్యం చెప్పారు. ఈ వేడుకలో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే తొలకంటి ప్రకాష్ గౌడ్, బీజేపీ నియోజకవర్గ ఇంచార్జ్, డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి, భారత రాష్ట్ర సమితి నియోజకవర్గం ఇంచార్జ్ కార్తీక్ రెడ్డి హాజరై అమ్మవారిని దర్శించుకుని, ఉత్సవాలను ప్రశంసించారు. వారు మాట్లాడుతూ, ఇది మన సంస్కృతిని, సంప్రదాయాలను ప్రతిబింబించే పండుగ. సమూహ భక్తితో మన సంస్కృతిని భావితరాలకు అందించాలి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు పగిడిమర్రి సూర్యనారాయణ, ఏర్వ సత్యనారాయణ, వీడెం రమేష్, మునిగపాటి విష్ణు,గద్దె కృష్ణ, శిరం దాస్ నరేందర్, వర్కల చందు, కోట శ్యామ్ కుమార్, కోట పవన్, మామిడి శెట్టి శ్రీనివాస్, బొనకుర్తి రాము, ఉడుత సురేష్, భాస్కర్, భానుచందర్, శశిరాజ్, తిరుర్ నగర్ గోపాల్, నాయకులు సాయి గౌడ్, సరికొండ వెంకటేష్, జీవన్ గౌడ్, అడికె అర్జున్, కళ్లెం లక్ష్మారెడ్డి, మైలర్ దేవ్ పల్లి డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు ఎస్. వెంకటేష్ కురుమ,నోముల రాము యదవ్, యూత్ అధ్యక్షుడు,అక్కెం రఘుయదవ్, రమేష్ ముదిరాజ్, కొంపలి జగదీష్ నేత, తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారి చల్లని చూపుతో ప్రజలంతా సుభిక్షండా ఉండాలి



**గండిపేట్(క్రైం మిర్రర్):** అమ్మవారి చల్లని చూపుతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని రాజేంద్రనగర్ నియోజకవర్గ బీజేపీ పార్టీ ఇన్‌చార్జ్, మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఆషాఢబోనాల ఉత్సవాలలలో భాగంగా మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని మధుబన్ కాలనీ, పద్మశాలిపురం, టీఎన్‌జీవోస్ కాలనీ, ప్రేమావతిపేట్, నేతాజీనగర్, బుద్వేల్, అపోో కాలనీ తదితర ప్రాంతాల్లో బోనాలను ఘనంగా నిర్వహించారు. తోకల శ్రీనివాస్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై దేవాలయాల్లో అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ అమ్మవారి చల్లని ఆశీస్సులు, దీవెనలతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో పాడిపంటలతో జీవితాంతం ఆనందంగా ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు. ఈ పూజల్లో దేవాలయాల కమిటీ సభ్యులు, నాయకులు బుచ్చిరెడ్డి, ఎల్‌విరెడ్డి, పాండు, శ్రీకాంత్‌రెడ్డి, అభి, మల్లికార్జున్, శ్రీనాథ్, ఉత్తమ్, కిరణ్, సుమంత్, రాజవర్ధన్‌రెడ్డి, పాండురంగారెడ్డి, సురేష్‌ముదిరాజ్,చందు, పవన్, వాసు, రఘుముదిరాజ్, సూర్యనారాయణ, చింటూ, నిఖిల్, చక్రధర్, లక్ష్మణ్, సురేష్, రవి, సురేష్, పార్టీ ముఖ్యనాయకులు, కార్యకర్తలు, స్థానిక యువకులు, ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## నార్సింగిలోని పోచమ్మ దేవాలయంలో బోనాల ఉత్సవాలు

**గండిపేట్(క్రైం మిర్రర్):** నార్సింగిలో భక్తిశ్రద్ధలతో సోమవారం కట్టమైసమ్మ బోనాల ఉత్సవాలను ఘనంగా జరిగాయి. పోచమ్మ దేవాలయం వద్ద నిర్వహించిన పూజల్లో భక్తుదలు అధికంగా పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. మహిళలు బోనం కుండలతో నైవేధ్యం తీసుకువచ్చి అమ్మవారికి సమర్పించారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా దేవాలయాల కమిటీ సభ్యులు భారీ ఏర్పాట్లు నిర్వహించారు. ఈ పూజల్లో బీజేపీ నార్సింగి మున్సిపల్ మాజీ అధ్యక్షులు చిక్కిరి భిక్షపతియాదవ్, నార్సింగి మున్సిపల్ అధ్యక్షులు నిండు నాగేష్, ఆంజనేయులు, చిక్కిరి రవియాదవ్, మల్లేష్యాదవ్, ఆర్కే మల్లేష్, ఆర్కే రాజు, జంగారెడ్డి, వడ్ల పవన్, కుమ్మరి చిన్నయ్య, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మానసిక వేధింపులతో ఆత్మహత్య

**చింతపల్లి పోలీస్ స్టేషన్ కేసు నమోదు.**

**నల్లగొండ(క్రైమ్ మిర్రర్):** మానసికంగా వేధించిన కారణంగానే తన భర్త ఆత్మహత్య చేసుకున్నాడని, భార్య ఇచ్చిన పిర్యాదు మేరకు చింతపల్లి పోలీస్ స్టేషన్ లో కేసు నమోదైంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని బద్దవారిగూడెం గ్రామానికి చెందిన కడారి చంద్రయ్య,(55) వ్యవసాయం చేస్తూ, గొర్రెల కాపరిగా జీవనం కొనసాగిస్తున్నాడు. మృతుడికి స్వంతంగా ఉన్న పొలంలో గొర్రెల మందతో ఉండే ఆయన, ఆదివారం రాత్రి, భోజనం చేసిన తరువాత ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మరుసటి రోజు ఉదయం మృతుని కుమారుడు కడారి నరేందర్ పొలం వద్దకు వెళ్లి చూడగా, చంద్రయ్య వేపచెట్టుకు తాడుతో ఉరివేసుకొని మృతిచెందిన దృశ్యం చూసాడు. వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వగా, సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పంచనామా నిర్వహించి, పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మానసికంగా వేధించి తన భర్తకు చావుకు కారణమైన, కుర్మపల్లి గ్రామానికి చెందిన వారాల రామచంద్రయ్య, వారాల జగదీష్, కనకటి ఈశ్వరమ్మ, వారాల రేణుక, వారాల రామేశ్వరమ్మ అనే వ్యక్తులు, గత కొంత కాలంగా మృతుడిని మానసికంగా వేధిస్తూ, నేరపూరిత కేసులతో బెదిరిస్తూ, జైలుకు పంపిస్తామని పలుమార్లు హెచ్చరిస్తూ వచ్చారని, దాంతో మృతుడు జీవితంపై విరక్తి చెంది, బతకలేని పరిస్థితికి వచ్చి, మానసిక ఒత్తిడికిలోనై మృతుడు ఆత్మహత్య చేసుకున్నాడని, భార్య కడారి ముత్యాలు ఇచ్చిన ఫిర్యాదు ఇచ్చినట్లు తెలిసింది. ఈ మేరకు ఫిర్యాదు ఆధారంగా, చింతపల్లి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ రాంమూర్తి తెలిపారు.



## బీఆర్ఎస్ నాయకులు విమర్శలు మానుకొని అభివృద్ధికి సహకరించాలి.

**వనపర్తి జిల్లా కాంగ్రెస్. అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ యాదవ్**

**వనపర్తి. జూలై21 (క్రైమ్ మిర్రర్) :** 10 సంవత్సరాల కాలంలో రైతు రుణమాఫీ చేయని గత బీఆర్ఎస్ ప్రభుత్వం నేడు బీఆర్ఎస్ నాయకులు విమర్శలు మానుకొని అభివృద్ధికి సహకరించాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ యాదవ్ అన్నారు.వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ యాదవ్ మాట్లాడుతూ...గత బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలో ఏ ఒక్క కుటుంబానికి రేషన్ కార్డు ఇవ్వకుండా కాలం గడిపిందని కానీ నేడు ప్రజా ప్రభుత్వం ఒక్క వనపర్తి జిల్లా లోనే 36,323 కుటుంబాలకు రేషన్ కార్డు ఇచ్చి అండగా నిలబడిందని అన్నారు.10 సంవత్సరాల కాలంలో రైతు రుణమాఫీ చేయకుండా కాలం గడుపుతే సీఎం రేవంత్ రెడ్డి రైతులను ఆదుకోవాలని మేనిఫెస్టో లో రెండు లక్షల రుణమాఫీ చేస్తామని ఇచ్చిన హామీ ప్రకారం జిల్లా వ్యాప్తంగా 61,687 రైతులకు 49,11,43,107 కోట్ల రూపాయలను రుణమాఫీ చేశారని అన్నారు.రైతు భరోసా కింద 175869 రైతులకు 205 కోట్లు ఇచ్చి పంటల పెట్టుబడికి సహాయంగా నిలిచామని అన్నారు.పది సంవత్సరాలు అధికారంలో ఉన్న కృష్ణానది , గోదావరి నీళ్ళు వాట కోసం నోరు మెదపని నాయకులు రేవంత్ రెడ్డిపై విమర్శలు చేయడం మంచిది కాదని హెచ్చరించారు.కాంగ్రెస్ పార్టీ మాట ఇచ్చిన ప్రకారం 500 రూపాయలకి గ్యాస్ సిలిండర్ అందిస్తున్నామని, రాష్ట్రవ్యాప్తంగా మహిళలకు ఉచిత బస్ సౌకర్యం కల్పించామని,గృహజ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల కరెంటును ఉచితంగా అందిస్తున్నామని అన్నారు.రాష్ట్రంలో వరి పండించిన రైతు నుంచి ప్రతి గింజ రాష్ట్ర ప్రభుత్వమే కొంటూ సన్న వడ్లకు క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ ఇస్తున్నామని తెలిపారు.రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు సన్న బియ్యం తినాలనే ఉద్దేశంతో రాష్ట్రవ్యాప్తంగా సన్నబియ్యం ఇస్తున్నామని అన్నారు.రాష్ట్రంలో ప్రతి పల్లెలో ఇందిరమ్మ ఇల్లు ఉండాలని ప్రతి పేదవాడు ఆత్మగౌరవంతో బతకాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను ఇస్తున్నామని అన్నారు.కోటి మంది మహిళలను కోటీశ్వరుని చేయాలని లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం




వారికి సోలార్ ప్లాంట్లను, పెట్రోల్ బంక్ లను,ఆర్టీసీ బస్సుల ఓనర్లను చేసి వారి అభివృద్ధికి సహకరిస్తుందని అన్నారు.దేశంలోనే మొట్టమొదటిగా కుల గణన చేసిన రాష్ట్రంగా తెలంగాణ రాష్ట్రం నిలిచిందని అన్నారు.వచ్చే స్థానిక ఎలక్షన్లో 42 శాతం బీసీలకు సీట్లు కేటాయిస్తున్నామని తెలిపారు.బిఆర్ఎస్ నాయకులు విమర్శలు మానుకొని అభివృద్ధికి సహకరించాలని కోరారు.ఈనెల 25న న్యూఢిల్లీ తల్క టోరా స్టేడియంలో భాగీ దారీ న్యాయ సమ్మేళనం కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ నిర్వహిస్తుందని అందులో కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,రాష్ట్ర పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ వివిధ రాష్ట్రాల ఓబిసి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొంటున్నారని,కావున వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ నుంచి బీసీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ యాదవ్,జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చీర్ల జనార్ధన్,వనపర్తి జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు సమద్ మియా,వనపర్తి జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు జానకి రాములు,వనపర్తి పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ కదిరే రాములు యాదవ్,చిన్నంబావి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చంద్రశేఖర్ యాదవ్,పెద్దమందడి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెంటన్న యాదవ్,వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బాబా,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోళ్ల వెంకటేష్,జానంపేట నాగరాజు,మన్యం సోషల్ మీడియా కోఆర్డినేటర్ గట్టు రాజు తదితరులు పాల్గొన్నారు.

## టీయూడబ్ల్యూజే జిల్లా మహాసభలను విజయవంతం చేయండి

**రాష్ట్ర కార్యదర్శి గుండ్రాతి మధు గౌడ్**

**పెబ్బేరు జూలై21 (క్రైమ్ మిర్రర్):** టీయూడబ్ల్యూజే (ఐజేయు) తృతీయ జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని యూనియన్ స్టేట్ సెక్రటరీ గుండ్రాతి మధు గౌడ్ పిలుపునిచ్చారు.సోమవారం పెబ్బేరు ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన జిల్లా మహాసభల సన్నాహక సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.జర్నలిస్టుల సంక్షేమానికి ప్రెస్ అకాడమీ ఛైర్మన్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో నడుస్తున్న




టీయూడబ్ల్యూజే యూనియన్ పెద్దపీట వేస్తుందని అన్నారు.ప్రతి సమస్యలపై గళమెత్తి రాష్ట్ర ప్రభుత్వంతో పోరాడి జర్నలిస్టులకు కావలసిన విద్య,వైద్యం,అక్రిడిటేషన్ కార్డులు,ఇళ్ల స్థలాలపై మొదటి నుంచి కొట్లాడి ఇప్పించిన ఏకైక యూనియన్ టీయూడబ్ల్యూజే అని చెప్పారు.తృతీయ జిల్లా సభలకు ముఖ్య అతిథులుగా మంత్రులు జూపల్లి కృష్ణా రావు,వాకిటి శ్రీహరి,స్థానిక ఎమ్మెల్యే మేఘా రెడ్డి,దేవరకద్ర ఎమ్మెల్యే జీఎంఆర్,ఐజేయు స్టీరింగ్ కమిటీ మెంబర్ దేవులపల్లి అమర్,యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు విరాహత్ అలీ,ప్రధాన కార్యదర్శి రామ్నారాయణ,స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ స్టేట్ ఛైర్మన్ శివసేనా రెడ్డి, డీసీసీబీ ఛైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి వస్తున్నారని,జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాల్సిందిగా వారిని కోరనున్నట్లు తెలిపారు. కమిటీలో ఉండేవారే లీడర్లు కాదని, సభకు వచ్చే ఒక్క జర్నలిస్టు లీడరేనని అన్నారు.జిల్లా మహాసభలకు అన్ని మండలాల నుంచి యునియన్ సభ్యులు అధిక సంఖ్యలో హాజరై జర్నలిస్టుల ఐక్యతను చాటుతూ జయప్రదం చేయాలని కోరారు. అనంతరం ఇటీవలే న్యాయవాద పట్టా అందుకున్న సీనియర్ జర్నలిస్టు పౌర్ణా రెడ్డిని పెబ్బేరు ప్రెస్ క్లబ్ సభ్యులతో పాటు వనపర్తి నుంచి వచ్చిన యూనియన్ నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ మాధవరావు,ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు బాలవర్ధన్, జర్నలిస్టులు ఊషన్న, శ్రీనివాసరావు ,రాజు, మణ్యం, నరసింహరాజు, అరుణ్,ఎన్. శ్రీనివాస్,రవికాంత్, ప్రధాన కార్యదర్శి సూర్యవంశం పరుశరాముడు. విజయ్ కుమార్, బాల రాజు, కిరణ్ కుమార్ గౌడ్,రాజేంద్రప్రసాద్, గోపాలకృష్ణ, ఎ.విజయ్, ,కెఎం. భాషా, అతీక్, మణ్నెం, రమేష్, నాగరాములు, రాంబాబు, రామకృష్ణ, రంజిత్,తరుణ్,ప్రకాష్,గోపి,నాగరాజు, మహేష్, శంకర్, మిద్దె రాములు,శ్రీకాంత్,బద్రుద్దీన్, గోవిందు,ం ాజేష్,ఎం. రాములు,ఎ. రాము, శివరాజు తదితరులు పాల్గొన్నారు.